# ఎస్ఎఫ్ఐ టాలెంట్ టెస్ట్ అభినందనీయం

- పరీక్షలకు మానసికంగా సన్నద్ధం చేసేందుకు ఉపయోగపడుతుంది
- జిల్లా విద్యాశాఖ అధికారి ఎం.వెంకటేశ్వర చారి
- ఫిబ్రవరి 19, 20 తేదీల్లో మండల స్థాయిలో, ఫిబ్రవరి 24న జిల్లా స్థాయిలో టాలెంట్ టెస్ట్
- టాలెంట్ టెస్ట్ కరపత్రం ఆవిష్కరించిన డిఈవో



**కొత్తగూడెం, ఫిబ్రవరి13(కెరటం ప్రతినిధి)**

భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ), భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 24న జిల్లా స్థాయి, ఫిబ్రవరి 19,20న మండలస్థాయిలో విద్యార్థులలో ప్రతిభను వెలికి తీసేందుకు, విద్యార్థులలో పోటీతత్వాన్ని నెలకొల్పేందుకు, రానున్న పరీక్షలకు సన్నద్ధం చేసేందుకు, టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు హైస్కూళ్లలో ఈ పరీక్షను నిర్వహించనున్నట్లు, సుమారు 10 వేల మంది విద్యార్థులు పాల్గొననున్నట్లు తెలిపారు. బుధవారం స్థానిక జిల్లా ఇంటిగ్రేటెడ్ కలెక్టర్ కార్యాలయంలో జిల్లా విద్యాశాఖాధికారి ఎమ్ వెంకటేశ్వర చారి టాలెంట్ టెస్ట్ కరపత్రం ఆవిష్కరించారు. డిఈఓ ఎస్ఎఫ్ఐ నాయకులతో మాట్లాడుతూ విద్యార్థులు పరీక్షలకు సన్నద్ధం కావాలని, మానసికంగా దృఢంగా తయారయ్యేందుకు ఇటువంటి టాలెంట్ టెస్ట్ లు ఉపయోగపడతాయని, ఎస్ఎఫ్ఐ నిర్వహిస్తున్న టాలెంట్ టెస్ట్ అభినందనీయం అని అన్నారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి, టాలెంట్ టెస్ట్ జిల్లా కన్వీనర్ బుర్ర వీరభద్రం.. మాట్లాడుతూ మండల స్థాయిలో నిర్వహించే పరీక్షలో మొదటి 5 గురిని ఎంపిక చేసి జిల్లా స్థాయిలో పోటీ పరీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లా స్థాయిలో మొదటి ముగ్గురికి రూ.5000, 3000, 1500, షీల్డ్ బహుమతులను అందజేయనున్నట్లు తెలిపారు, జిల్లా స్థాయిలో పాల్గొన్న ప్రతీ విద్యార్థికీ కన్సోలేషన్ బహుమతులు ఇవ్వనున్నట్లు తెలిపారు. విద్యార్థులు పరీక్ష ఎంట్రీ ఫీజు రూ.30 చెల్లించి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కోరారు, వివరాల కోసం 9492930835, 9014304293 నెంబర్లను సంప్రదించాలని కోరారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బయ్యా అభిమన్యు, జిల్లా సహాయ కార్యదర్శి మందా నాగకృష్ణ, కొత్తగూడెం డివిజన్ ఉపాధ్యక్షులు రామ్ చరణ్ తదితరులు పాల్గొన్నారు.



## పివి5 అండర్ గ్రౌండ్ పరిశీలించిన రజాక్

**కొత్తగూడెం, ఫిబ్రవరి13(కెరటం ప్రతినిధి)**

పీవీకే 5గనిలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఐఎన్టీయుసి వైస్ ప్రెసిడెంట్ రజాక్ అండర్ గ్రౌండ్ విజిట్ చేయడం జరిగినది. పీవీకే5 గనిలో మ్యాన్ రైడింగ్ సౌకర్యం లేకపోవడం వల్ల కార్మికులు నడక భారాన్ని ఎదుర్కొంటున్నారు. ఈ విషయమై గని మేనేజర్ని సంప్రదించగా మ్యాన్ రైడింగ్ పనులను పూర్తి చేయడానికి అవసమైన మ్యాన్ పవర్ డ్యూటీలకు రాకపోవడం వల్ల మూడు షిఫ్టలలో పనులను పెట్టలేక పోచున్నామని గని మేనేజర్ తెలపడం జరిగినది. ఈ విషయాన్నీ ఉన్నదాధికారుల దృష్టికి తీసుకురావడం జరిగినది. వారు సమస్యను అర్థం చేసుకొని పీవీకే 5గనికి ఇతర ఏరేయాల నుండి వంద మంది జనరల్ మజ్దూర్లను పంపిస్తామని, ఆసక్తి గల కార్మికుల నుండి అప్లికేషన్‌లను స్వీకరించడం జరిగినది. కనుక ఐఎన్టీయుసి యూనియన్ సెక్రటరీ జనరల్ జన ప్రసాద్, డైరెక్టర్లతో మాట్లాడటం జరిగింది, దానికనుగుణంగామ్యాన్ పవర్‌ను పీవీకే 5మైన్‌కు పంపడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయని, తద్వారా పీవీకే 5 మైన్‌లో మ్యాన్ రైడింగ్ పూర్తి చేయడానికి కృషి చేస్తామని ఐఎన్టియూసి వైస్ ప్రెసిడెంట్ రజాక్ తెలపడం జరిగినది. ఈ కార్యక్రమం ఐఎన్టీయుసి నాయకులు చిలక రాజయ్య, బోరింగ్ శంకర్, అండర్ మేనేజర్ పంకజ్ దాస్ తదితరులు పాల్గొన్నారు.

# గుండె జబ్బులపై అవగాహనకు 'ది బ్రౌన్ హార్ట్'

**హైదరాబాద్, ఫిబ్రవరి13(కెరటం ప్రతినిధి)**




గుండె జబ్బులతో బాధపడుతున్న భారతీయులలో మార్పు తీసుకురావాలన్న లక్ష్యంతో 'ది బ్రౌన్ హార్ట్' డాక్యుమెంటరీ చిత్రీకరిస్తున్నట్లు ఇండో అమెరికన్ ఫిల్మ్ మేకర్, ఫిజిషియన్ డాక్టర్ నిర్మల్ జోషి తెలిపారు. ప్రపంచంలోని అగ్రశ్రేణి గుండె నిపుణులతో మాట్లాడి చిత్రీకరించే పనిని చేపట్టానని చెప్పారు. ప్రఖ్యాత కార్డియాక్ సర్జన్, విరించి హాస్పిటల్స్ ఛైర్మన్ డాక్టర్ ప్రతీక్ భట్నాగర్ తో కలిసి బంజారాహిల్స్ లోని విరించి హాస్పిటల్ లో బుధవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ నిర్మల్ జోషి మాట్లాడుతూ భారతదేశం ప్రపంచంలోని అత్యుత్తమ వైద్యులను కలిగి ఉందన్నారు. వీరు భారతదేశంతో పాటు యూకే, యూఎస్ఏ, ఆస్ట్రేలియా తదితర దేశాలలో ప్రాక్టీస్ చేస్తున్నారని చెప్పారు. ఎక్కడ పని చేసినా భారతదేశానికి ఎనలేని కీర్తి ప్రతిష్టలు తెస్తున్నారని తెలిపారు. ఇది ఎంతో గర్వించదగిన విషయం అన్నారు. నేను నిర్మిస్తున్న డాక్యుమెంటరీ పేరు 'ది బ్రౌన్ హార్ట్' అన్నారు. సుమారు 35 నుంచి 40 ఏళు హెల్త్ కేర్ లో ప్రాక్టీసు చేశానన్నారు. రోగులను జాగ్రత్తగా చూసుకున్నానని తెలిపారు. ఈ సమయంలో ఒక రోగిని ఒక వైద్యుడు జాగ్రత్తగా చూసుకున్నప్పుడు, ఒకరి జీవితాన్ని మాత్రమే ప్రభావితం చేస్తారన్నారు. బ్రౌన్ హార్ట్ అనే కాన్సెప్ట్ అనేక జీవితాలను ఏకకాలంలో ప్రభావితం చేసే చాలా పెద్ద పని అన్నారు. దీనిని బ్రౌన్ హార్ట్ అని పిలవడానికి కారణం.. భారతీయల హృదయం ప్రత్యేకమైనదన్నారు. మనలో చాలా మంది త్వరగా గుండెపోటుకు గురవుతున్నారని చెప్పారు. చాలా మంది గుండెపోటుతో మరణిస్తున్నారని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా భారతీయులకు వచ్చే గుండెపోటులో 50 శాతం 50 ఏళ్ల కంటే తక్కువ వయస్సు ఉన్నవారిలో వస్తుందన్నారు. భారతీయులలో గుండె జబ్బులు ఇతరులతో పోలిస్తే 2 నుంచి 4 రెట్లు అధికంగా ఉన్నాయన్నారు. 19, 25, 30 ఏళ్లు గల వారు వ్యాయామం చేస్తున్న వారు గుండెపోటుతో ఆకస్మికంగా మరణిస్తున్నారని తెలిపారు. డాక్టర్ భట్నాగర్ 19 ఏళ్ల వయస్సులో ఉన్న వ్యక్తికి కూడా శస్త్రచికిత్స చేశారని, అది ఆగాలన్నారు. అందుకే ఈ డాక్యుమెంటరీని నిర్మించే పనిలో పడ్డామన్నారు. వైద్య సంఘం ద్వారా వివిధ వేదికలపైన ప్రజలకు తన ఆందోళనను వ్యక్తం చేస్తున్నప్పటికీ ప్రజలు పట్టించుకోవడం లేదన్నారు. నిజమైన పాత్రలు, జీవిత సంఘటనలతో కూడిన చిత్రం ద్వారా ఏదైనా చేయడానికి తనను ప్రేరేపించిందని తెలిపారు.



## గణేష్ టెంపుల్‌లో అన్నదాన కార్యక్రమం

### ముఖ్య అతిథిగా పాల్గొన్న టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు

**కొత్తగూడెం, ఫిబ్రవరి13(కెరటం ప్రతినిధి)**

శ్రీ విజయ విఘ్నేశ్వర ఆలయంలో గణేష్ భక్త బృందం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు పాల్గొన్నారు. అన్నదాన కార్యక్రమం అనంతరం ఆయన మాట్లాడుతు అందరు కలసి ఇలా అన్నదాన కార్యక్రమం చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వ్యాపారులు పల్లపోతు వాసు, సంకా శ్రీనివాస్ రావు, పల్లపోతు నవీన్, దీపక్ అగర్వాల్, బోగా నారాయణ, బోగా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# జోయి హాస్పిటల్స్ 'ఫ్యామిలీ ఓపీడీ కార్డు' ఆవిష్కరణ

**హైదరాబాద్, ఫిబ్రవరి13(కెరటం ప్రతినిధి)**




రోగులకు విశేష ప్రయోజనాలు అందించాలన్న ఉద్దేశంతో జోయి హాస్పిటల్స్ ప్రవేశ పెట్టిన ఫ్యామిలీ ఓపీడీ కార్డును శ్రీ రవి రాజ్, సబ్ ఇన్ స్పెక్టర్ ఆఫ్ పోలీస్, %వా=% నగర్ పోలీస్ స్టేషన్, అమీర్‌పేట్ లోని జోయి హాస్పిటల్స్ లో బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీ రవి రాజ్ మాట్లాడుతూ రోగులకు విస్తృత ప్రయోజనాలు అందించే ఈ కార్డు ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా జోయి హాస్పిటల్స్ సీఈవో డాక్టర్ సంజయ్ తపాడియా మాట్లాడుతూ ఈ ఫ్యామిలీ ఓపీడీ కార్డ్ కేవలం రూ.500తో ఆరు ఔట్ పేషెంట్ డాక్టర్ కన్సల్టేషన్స్ అందజేస్తుందన్నారు. ఈ ఆరు ఫిజికల్ కన్సల్టేషన్లు అమీర్‌పేటలోని జోయి హాస్పిటల్స్‌లో ఇంటర్నల్ మెడిసిన్, గైనకాలజీ, అబ్‌స్టెట్రిక్స్, పీడియాట్రిక్స్, జనరల్ సర్జరీ, ఆర్థోపెడిక్స్, ఫిజియోథెరపీలో ఒక వ్యక్తి లేదా ఆరుగురు సభ్యులతో కూడిన ఫ్యామిలీ పొందవచ్చన్నారు. ఈ కార్డ్ అమీర్‌పేట ఆసుపత్రిలో కొనుగోలు తేదీ నుంచి 120 రోజుల వరకు చెల్లుబాటు అవుతుందన్నారు. జోయి హాస్పిటల్స్ సోమాజిగూడ, అమీర్‌పేట్, అత్తాపూర్‌లో అత్యాధునిక ఆసుపత్రులను కలిగి ఉందని చెప్పారు. రోగి కేంద్రీకృత సంరక్షణలో హైదరాబాద్‌లోని ప్రముఖ ఆరోగ్య సంరక్షణ ప్రదాతలలో ఒకటన్నారు. అనారోగ్యం చేస్తే సొంతంగా ఔషదాలను వాడుతున్నారని తెలిపారు. దీనివల్ల వ్యాధి తీవ్రత పెరిగే అవకాశం ఉందన్నారు. స్వీయ చికిత్స అనంతరం ఈ విషయం వైద్యులకు తెలియజేస్తున్నారని చెప్పారు. స్వీయ చికిత్సకు ప్రధాన కారణం భరించలేనంతగా ఉన్న కన్సల్టేషన్ రుసుమేనన్నారు. అయితే, ఆదిలోనే రోగ నిర్ధారణ చేయగలిగితే వ్యాధిని అరికట్టగలమన్నారు.



## జర్నలిస్ట్‌కు అండగా నాగా సీతారాములు

**కొత్తగూడెం, ఫిబ్రవరి13(కెరటం ప్రతినిధి)**

సీనియర్ జర్నలిస్ట్ కరాటే సదానందం డిస్క్ సంబంధిత నొప్పితో ఇబ్బందిపడుతు చికిత్స తీసుకుంటున్నారు. మీడియా మిత్రుల ద్వారా విషయం తెలుసుకున్న టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు మానవతా దృక్పథంతో స్పందించి సదానందం ఆరోగ్య పరిస్థితి వాకబు చేసి నెల రోజులకు సంబంధించిన మందులతో పాటుగా పౌష్టికాహారం కోసం డ్రై ఫ్రూట్స్ అందించారు. అనునిత్యం ప్రజల సమస్యలను వెలుగులోకి తెచ్చే పాత్రికేయ మిత్రులు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని, అక్రిడెషన్ లేని విలేకరులకు కూడా హెల్త్ కార్డులు అందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రణాళిక చేసిందని అతి త్వరలో సీఎం రేవంత్ రెడ్డి సారద్యంలో దీన్ని అమలు చేయనున్నారని, విలేకరులకు కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోబోతుందన్నారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు బొల్లం ఉదయ్ కుమార్, నాగరాజు యాదవ్, సాయి ముఖేష్, సీనియర్ పాత్రికేయులు సీమకుర్తి రామకృష్ణ, సైదులు, కాకటి బాబు, పొన్నం ఉపేందర్ నాయడు, కరాటే మాస్టర్ ఈ మొగిలి తదితరులు పాల్గొన్నారు.